## చిట్టెం గెలుపుతోనే అభివృద్ధి

- ఎమ్మెల్యే చిట్టెం కుమారుడు చాణక్యరెడ్డి



ఆత్మకూరులో ప్రచారం నిర్వహిస్తున్న చిట్టెం చాణక్యరెడ్డి

ఆత్మకూరు, నవంబర్ 14: ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గెలుపుతోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతుందని బీఆర్‌ఎస్ యువనాయకుడు, ఎమ్మెల్యే తనయుడు చిట్టెం చాణక్యరెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కేసీఆర్ పదేళ్లుగా చేస్తున్న అభివృద్ధి కార్య క్రమాలను వివరిస్తూ కొత్త మ్యానిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకూ వివరించారు. మళ్లీ అధికారంలోకి వస్తే ఆత్మకూరు ప్రజల రెవెన్యూ డివిజన్ ఆకాంక్షను సాక్షాత్తు సీఎం కేసీఆర్ నెరవేరుస్తానని హామీ ఇచ్చారని, మన పట్టణాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పర్చుకునే సదావకాశం మన చేతుల్లోనే ఉందన్నారు. కారు గుర్తుకు ఓటేసి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి రెవెన్యూ డివిజన్‌తో పాటు అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం పరిశీలన

అమరచింత, నవంబర్ 14: మండలంలోని చంద్రప్పనాయక్ తండాలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం తాసీల్దార్ షేక్‌చంద్‌పాషా, ఆర్ఐ గోపాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు కల్పించనున్న సదు పాయాలను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజన్నాన్ని పరిశీలించారు. చేసి నాణ్యమైన భోజనం అందుతుందా, ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకు వస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రప్ప నాయక్‌తండాలో దాదాపు ఎనిమిది వందల మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో అధికారులకు, ఏజెంట్లకు, ఓటర్లకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ లైట్లు, తాగునీటి వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

## హైదరాబాద్‌కు తరలిన చేనేత కార్మికులు

అమరచింత, నవంబర్ 14: హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన చేనేత కార్మికుల సదస్సుకు మంగళవారం అమరచింత చేనేత కార్మికులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కార్యక్రమంలో చేనేత కార్మికులు పారుపల్లి సత్యన్న, సోములు , రామలింగం, కృష్ణయ్య, వేణు, మహిమూద్, శ్రీను, తిరుమల శ్రీనువాసులు, రఘు, కురుమన్న, కుమార్ ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో గ్రామదేవతల బోనాలు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

ఊట్కూర్, నవంబర్ 14: మండలంలోని మల్లెపల్లిలో మంగళవారం భక్తి శ్రద్ధలతో గ్రామ దేవతలైన బురుజు తాయమ్మ, గాండ్లోళ్ల తాయమ్మ బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనం కుండలు, మొలకల గంపలతో మేళ తాళాల మధ్య గ్రామంలో ఊరేగుతూ అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి బోనం కుండలతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మాణిక్యమ్మ, ఉప సర్పంచ్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠ

అమరచింత, నవంబర్ 14: పట్టణంలో మంగళవారం బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీకృష్ణనగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన యాగశాలలో వేద పండితులు గణపతి పూజ, జలాధివాసం, ధ్యానదివాసం పూజలు చేశారు. పూజల్లో మున్సిపాల్ చైర్‌పర్సన్ మంగమ్మ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవ కమిటీ సభ్యులు రమేశ్, వెంకటేశ్వర్‌రెడ్డి, మారెడి కృష్ణారెడ్డి, నారాల నారాయణ, కృష్ణమూర్తి, హన్మంతురెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై..

- స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌లో చేరికలు
- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్ టౌన్, నవంబర్14: సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకరర్శితులై అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలనే లక్ష్యంతో ఇతర పార్టీల కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఊట్కూర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ విజయసింహా రెడ్డి, పెద్ద జట్రం గ్రామ మాజీ సర్పంచ్ సాయిలు గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం పెద్ద జట్రం గ్రామానికి చెందిన 50 మంది వాల్మికి బోయ యువకులు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నివాసంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలో కొత్త, పాత అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తానన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పెద్ద జట్రం గ్రామ నాయకులు బోయ నర్సప్ప, బోయ బాలప్ప, బోయ కతలప్ప, బోయ గోపాల్, బోయ లింగం తదితరులు ఉన్నారు.



ఆవులను పూజిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం దంపతులు

### గోవర్ధన పూజలో..

మక్తల్ మండలం పస్పుల గ్రామ సమీపంలో అనా కులం గోకులం గోశాలలో మంగళవారం మక్తల్ పట్ట ణానికి చెందిన వ్యాపార వేత్త రఘుప్రసన్నభట్ సోదరులు ఆచార్య రాఘవేంద్రాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన గోవర్ధన పూజలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, సుచరితారెడ్డి దంపతులు పాల్గొని గోవులను పూ జించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మక్తల్ ప్రాంతంలో గోశాల నిర్వహించడం అభినందనీయ మన్నారు. అనంతరం ఎమ్మెల్యే చిట్టెం దంపతులను గోశా ల నిర్వాహకులు రాధాకృష్ణభట్, మోహన్‌భట్, రఘు ప్రసన్న భట్ సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్‌గుప్తా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్ గౌడ్, నాయకులు ఆశిరెడ్డి, మారుతి గౌడ్, చిన్న హన్మంతు, ఈశ్వర్ యాదవ్, నేతాజీ, జుట్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ధ్యేయం

### బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



ఊట్కూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఊట్కూర్, నవంబర్ 14 : పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్‌ఎస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకురావాలని ఎంపీటీసీ జయమ్మ నర్సింహులుగౌడ్ కోరారు. మంగళవారం మండలంలోని ఎడవెల్లిలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి మద్దతుగా కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులు, మహిళలు, వికలాంగులను కలిసి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న కేసీఆర్‌ను తిరిగి సీఎంగా, చిట్టెంను ఎమ్మెల్యేగా గెలిపిస్తేనే మరింత అభివృద్ధి జరుగుతుందని సూచించారు. కాంగ్రెస్ పార్టీ మాయ మాటలను నమ్మి ఓట్లేస్తు కర్ణాటక తరహాలో అరిగోస తప్పదన్నారు. అలాగే కొత్తపల్లి, పాతపల్లి, బిజ్వారం గ్రామాల్లో కార్యకర్తలు మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు ఉప్పరి రాజేశ్, నాయకులు భాస్కర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, అంజి, రాజేశ్వర్ గౌడ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### అమరచింతలో..

అమరచింత, నవంబర్ 14: మండలంలోని కృష్ణంపల్లి, నందిమల్ల, నందిమల్ల ఎక్స్ రోడ్డు గ్రామాల్లో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి మద్దతుగా ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ మక్తల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేచిట్టెం రామ్మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు చెన్నమ్మ, కురుమన్న, బీఆర్‌ఎస్ నాయకులు రాజు, సుధాకర్, కుర్మారెడ్డి, వెంకటన్న, సోములు తదితరులు పాల్గొన్నారు.

### నర్వలో..

నర్వ, నవంబర్14: మండల కేంద్రంతో పాటు పాతర్చేడ్, కొత్తపల్లి, ఉందెకోడ్, బెక్కర్‌పల్లి, నాగిరెడ్డిపల్లి, లక్కర్‌దొడ్డి, కల్వాల, రాయికోడ్ గ్రామాల్లో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఇంటికి లబ్ధి చేకుర్చే విధంగా కృషి చేస్తున్నారన్నారు. కారుగుర్తుకు ఓటేసి మక్తల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి మరిం త అభివృద్ధి సాధించుకోవాలని కోరా రు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు అయ్యన్న, నెల్లూరు వెంకటయ్య, కేశవులు, వెంకటేశ్వర్‌రావు, శివ, వెంకట్‌రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచు లు,ఎంపీటీసీలు,నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

### మక్తల్‌లో..

మక్తల్‌టౌన్, నవంబర్ 14: బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి మద్దతుగా మంగళవారం పట్ట ణంలోని 1,5,10 వార్డుల్లో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు ఈ సందర్భంగా 1వ వార్డు కౌన్సిలర్ పసుల శ్వేతా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మక్తల్ పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభి వృద్ధి చేసిన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలలని కోరారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు పాపిరెడ్డి, రంజిత్ రెడ్డి, జగదీస్, హరిలాల్, జూట్ల సాగర్, గిరిలాల్ తదితరులు ఉన్నారు.



అమరచింతలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మక్తల్ పట్టణంలో..